అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 01 ఆగస్టు 2023 పేజీలు : 04

3న ఆత్మకూరులో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పర్యటన

- చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల సునీత

పరిటాల రవీంద్ర సాగునీటి పథకంను పరిశీలిస్తున్న పరిటాల సునీత , చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లపై నాయకులతో చర్చిస్తున్న పరిటాల సునీత.

ఆత్మకూరు, జులై 31 ప్రభాతవార్త

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో బాగంగా టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 31న గురువారం ఆత్మకూరులో పర్యటించి సింగనగుట్ట వద్దనున్న పరిటాల రవీంద్ర సాగునీటి పథకం పనులను పరిశీలించనున్నట్టు మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. ఈమేరకు పార్టీ అనంతపురం, పుట్టపర్తి జిల్లాల అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, బి.కే. పార్థసారథితో కలిసి సోమవారం మాజీమంత్రి పరిటాల సునీత సింగనగుట్ట వద్దనున్న పరిటాల రవీంద్ర సాగునీటి పథకంను పరిశీలించి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. టిడిపి ప్రభుత్వంలో నిర్మాణమైన సాగునీటి ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని పాలకుల అవలంభిస్తున్న నిర్లక్ష్యవిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. టిడిపిప్రభుత్వ హాయంలో జీడిపల్లి రిజర్వాయర్ నుండి పేరూరు డ్యాం వరకూ కాలువ పనులను చేపట్టగా వైసీపీ ప్రభుత్వం పనులను నిలిపివేయటంఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. నాలుగేళ్ళలో పాలకులు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులు పరిహారం దక్కుతుందని కోటిఆశలతో ఎదురు చూస్తుండగా కనీసం రూ.1కూడా నష్టపరిహారం అందించిన దాఖాలాలు లేవని విమర్శించారు. అభివృద్ధి ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలిన ప్రభుత్వం ప్రజలకు తీరనిఅన్యాయం చేసిందని ద్వజమెత్తారు. ప్రాజెక్టునుపూర్తిచేసి నీరు అందిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ఎంతో ఆర్భాటంగా ప్రగల్భాలు పలికారని కానీ ఆధిశగా ముందుకెళ్ళిన పాపాన పోలేదని అపద్దపు మాటలతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తుండటం సిగ్గుచేటని అన్నారు. క్షేత్రస్తాయిలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శించి వైసీపీ పాలకులు ద్వంద్వవైఖరిని ప్రజలకు వివరించటానికే అధినేత చంద్రబాబునాయుడు పర్యటనకు ఇస్తున్నారని పరిటాలరవీంద్ర సాగునీటి పథకం 2వ లిఫ్ట్, కాలువను పరిశీలించిన అనంతరం ఆయన మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ నందు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని పరిటాల సునీత వెల్లడించారు. కన్వీనర్ శ్రీనివాసులు, ఎంబికే ప్యాన్ ్స అధ్యక్షులు పూల ఓబుళపతి, వాల్మీకి సాధికారిక అధ్యక్షులు కందుల ఓబుళపతి, నాయకులు బొమ్మయ్య, అక్కులప్ప, ఆదెప్ప, రామదాసు, శ్రీనివాసులు, అంకే ఆనంద్, వలి, మంగలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సాకే భారతికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తాం

- సాకే భారతిని యువత రోల్ మోడల్‌గా తీసుకోవాలి

- ప్రభుత్వం తరుపున సాకే భారతికి రెండు ఎకరాల పొలం పట్టా అందచేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త

కూలి పనిచేస్తూ ఎస్‌కె యూనివర్సిటీలో కెమిస్ట్రీలో పిహెచ్‌డి పూర్తి చేసిన సాకే భారతికి ప్రభుత్వం నుండి అవసరమైన సహాయ సహకారా లు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శింగనమల మండలం నాగలగుడ్డం గ్రామానికి చెందిన సాకే భారతి జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా శింగనమల మండలం సోదనపల్లి గ్రామం వద్ద సర్వే నెంబర్ 9-12లో రెండు ఎకరాల పొలానికి సంబంధించి న పట్టాన్ని సాకే భారతికి కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూలి పనిచేస్తూ ఎస్‌కె యూనివర్సిటీలో కెమిస్ట్రీలో సాకే భారతి పిహెచ్‌డి చేయడం జిల్లాకే గర్వకారణ మన్నారు. సంకల్పం గట్టిగా వుంటే ఏది ఆపదు అనేదానికి సాకే భారతి నిదర్శనమన్నారు. ఎన్నో అవాంతరాలు ఎదురైనా ఎక్కడా వెనుకడుగు వేయకుండా ఆమె అనుకున్నది సాధించి డాక్టర్ సాకే భారతిగా పేరుపొందారన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా 2 ఎకరాల పట్టా ఫారం అందుకుంటున్న డాక్టర్ సాకే భారతి

ఇతరులకు ఆదర్శంగా నిలిచి యువతకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. జిల్లా యంత్రాంగం నుండి సాకే భారతికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో తమవంతు సాయంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా వున్న ఆమె ఇంటికి పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆమెకు ఉద్యోగ అవకాశం కింద జూనియర్ లెక్చరర్ పోస్టును గుర్తించడం జరిగిందని, ఎస్‌కె యూనివర్సిటీ పరిధిలోని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీలో జూనియర్ లెక్చరర్ పోస్టు ఖాళీగా వుందని ఆమె ఒప్పుకుంటే ఆ పోస్టును ఆమెకు నామినేట్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆమెకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరు అనే దానికి సాకే భారతి ఒక నిదర్శమని ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కుషాల్‌జైన్, ఆర్డీఓ మధుసూదన్, శింగనమల తహశీల్దార్ ఈశ్వరమ్మ, సాకే భారతి భర్త శివప్రసాద్, కుమార్తె ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు గడువులోపే పరిష్కారం చూపించాలి

- జగనన్నకు చెబుదాం పిటిషన్లు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లరాదు- స్పందనలో 381 అర్జీలు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

జిల్లా రిజిస్ట్రార్ మృతికి సంతాపం తెలుపుతున్న కలెక్టర్, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌కు సంబంధించిన పిటిషన్లు ఒక్కటి కూడా బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లరాదని, గడువు లోపే పిటిషన్లకు పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలనుండి జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ గాయత్రిదేవి, ట్రైనీ కలెక్టర్ కుషాల్‌జైన్, ఆర్డీఓ మధుసూదన్, హౌసింగ్ పిడి కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 381 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల అధికారులతో వివిధ సమస్యలపై మాట్లాడి జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్ యక్రమం కింద వస్తున్న స్పందన గ్రీవెన్స్ పిటిషన్లకు నాణ్యతగా పరిష్కారం చూపించాలని, అర్జీదారుల్లో సంతృప్తిస్థాయి మరింత పెరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ శాఖపరిధిలో వచ్చిన పిటిషన్లకు సంబంధించి చూపించిన పరిష్కారం విషయమై అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి బాగాలేదని, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. కొన్ని శాఖలపరిధిలో అర్జీలకు నాణ్యతగా పరిష్కారం చూపించాలని, దీంతో సంతృప్తి స్థాయి బాగా వుందని, మరికొన్ని శాఖల పరిధిలో నాణ్యమైన పరిష్కారం లేక అసంతృప్తి స్థాయి ఎక్కువగా వుందన్నారు. జిల్లాలోని కుందుర్పి, గుమ్మగట్ట, తదితర దూర మండలాల నుండి జిల్లా కేంద్రానికి చిన్న చిన్న సమస్యలపై అర్జీలు అందించేందుకు ప్రజలు వస్తున్నారని, మండల స్థాయిలో ఎంపిడిఒ, తహశీల్దార్ ఇతర అధికారులు స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిసోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అన్నిశాఖలఅధికారులు తప్పక హాజరు కావాలన్నారు. అనుమతి లేకుండా ఎవరూ సెలవు తీసుకోరాదన్నారు. డివిజన్ స్థాయిలో అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించి ఫీడ్‌బ్యాక్ కాల్స్ ఎన్ని చేశారు, వాటిలో అర్జీదారులు సంతృప్తిస్థాయి, అసంతృప్తి స్థాయిపై పిపోర్టులను అందించాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్ యక్రమం కింద 169 వరకు దరఖాస్తులు ఈకెవైసి చేయాల్సి వుందని, వెంటనే పూర్తిచేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సోషల్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో 11.88 లక్షల మొక్కలు ఆయా శాఖల పరిధిలో నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని లక్ష్యం మేరకు మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. జగనన్నకుచెబుదాం, గ్రీవెన్స్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించి ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. అంతకుముందు ఈ నెల 29న శనివారం గుండెపోటుతో మృతి చెందిన జిల్లా రిజిస్ట్రార్ నాగభూషణం ఆకస్మిక మృతికి జిల్లా కలెక్టర్, వివిధశాఖల జిల్లా అధికారులు నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండునిమిషాలు మౌనం పాటించారు. ఆయన మృతి బాధాకరమన్నారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులంతా వివిధ రకాల ఒత్తిళ్లతో పనిచేస్తూ వుంటారని, అధికారులంతా నిత్యం మెడికల్ చెకప్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ ప్రశాంత్‌కుమార్, డిపిఒ ప్రభాకర్‌రావు, జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఏపిఐఐసి జడ్ఎం వరప్రసాద్, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, ఎల్‌డిఎం సత్యరాజ్, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, మెప్మా పిడి విజయలక్ష్మి, ఫిషరీష్ డిడి శాంతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలోనే స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి:

జగనన్నకు చెబుదాం-స్పందన ఫిర్యాదులను మండల స్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, వివిధ శాఖల అధికారులు 197 అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు కలెక్టర్ మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలు నాణ్యతతో పరిష్కరించాలని, జగనన్న సురక్ష అర్జీలకు పెండింగ్‌లో ఉంచకుండా టోకెన్ రైజ్ చేసి సర్వీసు రిక్వెస్టులను నివృత్తి చేయాలన్నారు. జగనన్న సురక్షఅమలులో రాష్ట్రంలోనే శ్రీసత్యసాయి జిల్లా 3వ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని, జిఆల్లలో 32 మండలాలు,6 మున్సిపాలిటీలు ఉండగా, జగన్న సురక్షలో భాగంగా 38 కమిటీలు పని చేస్తున్నాయనా ్నరు. కార్యక్రమం ప్రారంభమై 30 రోజులైందని, ఇప్పటి వరకు 5,05,299 కుటుంబాలను సర్వే చేయగా, 4,88,157 మందికి సేవా సర్టిఫికెట్లు అందజేశారన్నారు. పంచాయతీరాజ్ శాఖలో పనిచేసే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రభుత్వ ప్రధాన్యత భవనాలు, హౌసింగ్ నిర్మాణాల్లో పురోగతి ఉండేలా కృషి చేయాలన్నారు. వివిద వాలంటీర్లు హౌస్ హోల్డ్ సర్వేలో ఇప్పటి వరకు 80% పూర్తి చేశారని, త్వరలో 100%పూర్తి చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ముదిగుబ్బ, మడకశిర, తలుపుల, రోళ్ళ,కదిరి, ఎన్.పి.కుంట, మండలాలు వెనుకబడి ఉన్నాయని, ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు సంయుక్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటి సర్వే వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 7 వేల ఇంకుడు గుంతలు నరేగా ఫండ్స్ ద్వారా నిర్మించుటకు ప్రభుత్వం ఆమోదించిందనిమొదటి విడతగా 14 మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం పుట్టపర్తి ఎంపిడిఓ కార్యాలయం నందు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, జిల్లా డిపిఓ విజయ్‌కుమార్, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వేఅండ్‌ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయిసన్నిధిలో ఉట్టిపడిన సిమ్లా సంస్కృతి

- పుట్టపర్తి చేరుకున్న హిమాచల్ ప్రదేశ్ భక్త బృందం

ప్రశాంతి నిలయంలో హిమాచల్ ప్రదేశ్ భక్తుల సందడి దృశ్యమాలిక

పుట్టపర్తి, జులై 31, ప్రభాతవార్త

సత్యసాయి సన్నిధిలో సిమ్లా సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రదర్శనలు ఇచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌రాష్ట్రానికి చెందిన వందలాది మంది భక్తులు పర్తియాత్ర పేరిట ఇక్కడకు చేరుకున్నారు. ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభా మందిరంలో బాబా మహాసమాధిని దర్శించుకొని, రెండు రోజుల పాటు పర్తియాత్రగా వివిద ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్ జానపద నృత్యాలు, కతక్, నట్టి-జుమాక్రాకృత్య నాటికలు అద్భుతంగా ప్రదర్శించారు. ఆ రాష్ట్ర బాలవికాస్‌విద్యార్థులు నాటికలు నృత్యాలు వారి సంస్కృతిని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శనలు ఇచ్చారు. జ్వాలా ముఖిశ్రీకృష్ణయూరో పబ్లిక్ స్కూల్, కాంగ్రా జిల్లా బాలవికాస్ బాలికలు జమక్రా జానపద నృత్యాలు ఆహుతులను అలరించాయి. నార్త్ జోన్‌ఎస్ఎస్ఓ అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ అగర్వాల్ సబికులనుద్దేశించి ప్రసంగించారు. 2010 ఏప్రిల్ మాసంలో భగవాన్ సత్యసాయి బాబా సిమ్లాను సందర్శించి మధురజ్ఞాపకాలను గుర్తు చేస్తూ ఆ అనుభవాల గురించి ప్రసంగించారు. మహామంగళహారతితో మొదటి రోజు కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ దంపతులు బక్తులకు బాబా చిత్రపటాలను, ప్రసాదాలను పంచిపెట్టారు.



పోలీస్ 'స్పందన'కు 60 పిటిషన్లు

పిటిషన్లను స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జులై 31, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు సోమవారం ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం నందుజిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 60 పిటిషన్లను స్వీకరించారు. ప్రజలు అందించిన పిటిషన్లను ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటిని సంబంధిత అధికారులకు బదలాయించి, చట్టపరంగా ఉన్నవాటికి వెంటనే పరిష్కారం చూపవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, లీగల్ అడ్వైజర్ సాయినాథ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు 'స్పందన'కు 88 పిటిషన్లు

అర్జిలను స్వీకరిస్తున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు

అనంతపురం, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ కె.శ్రీనివాసరావు నిర్వహించిన స్పందనలో 88 పిటీషన్లను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రతి పిటీషనరుతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జుమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడారు. స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్పీ సిఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 31-07-2023 PM 10:35 Page 1

బిఎల్ఓలకు హెచ్చరికలు జారీ

సమావేశంలో మాట్లాడుతున్న తహశిల్దారు

సమావేశంకు హాజరైన బిఎల్ఓలు

డి.హిరేహాళ్ జులై 31 ప్రభాతవార్త : ఓటరు నమోదు, పరిసీలన, రద్దు పై ఇంటింటి సర్వేలో బిఎల్ఓలు తాత్సారం చేస్తే పాలనా పరమైన చర్యలు తప్పవని తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి బిఎల్ఓలకు హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం డి.హిరేహాళ్ మండల రెవెన్యూ కార్యాలయంలో డి.టి.బసవకుమార్‌తో కలసి బిఎల్ఓలతోసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఓటరుపరిశీలనలో చిన్న తప్పిదం జరిగినా బాధ్యులను క్షమించేది లేదని ప్రతి బిఎల్ఓకు 10 నుండి 25 ఇళ్ళ వరకు కేటాయండం జరగిందని సక్రమంగా వెరిఫికేషన్ చేయాలని తహశిల్దారు సూచించారు. సూపర్‌వైజర్లు వచ్చినప్పుడు ఓటరు వెరిఫి కేషన్ విధుల్లో బిఎల్ఓలకు షోకాజు నోటీసులు జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఇంటింటికి తిరిగి 18 ఏళ్ళు నిండి ఓటు నమోదు చేసుకోని వారి ఓటు నమోదు చేయాలి, ఓటురు మార్పులు, చేర్పులను నిశితంగా పరిశీలన చేయాలి, మరణించిన వారి ఓటును రద్దు చేయాలి వీటిని పాటించడంలో ఎలాంటి తప్పిదాలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఇందులో భూ రీసర్వే డి.టి. నిరోష, ఆర్.ఐ. రామాంజనేయులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే వైసీపి ప్రభుత్వ ధ్యేయం-మాజి యంయల్ఎ

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

బెళుగుప్ప జులై 31 ప్రభాతవార్త, : పేద ప్రజల అభ్యున్నతే వైసీపి ప్రభుత్వ ధ్యేయం అని మాజి యంయల్ఎ విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలో గడపగడపకు వైసీపి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న విశ్వేశ్వరరెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు పూలవర్షాలతో స్వాగతం పలికారు అనంతరం గ్రామంలో ప్రజల వద్దకువెళ్ళి ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమఫలాలు అందుతున్నతీరును అడిగి తెలుసుకొన్నారు.ప్రజలకు అవసరమైనవి గుర్తించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.అనంతరం సంక్షేమఫలాల సారధి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు.గడప గడపకు వైసీపి ప్రభుత్వం నాలుగేళ్ళ పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమఫలాలు అందించామని అప్పటి తెదేపా ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే నాయకులు,జన్మభూమి కమిటీ పెప్పిన వారికే సంక్షేమఫలాలు అందించేవారని వైసీపి ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్ళికుటుంభంకు అవసరమైన సంక్షేమఫలాలు ఇంటి ముందుకే వాలెంటీర్ల ద్వారా అందిస్తున్న వైసీపి ప్రభుత్వంపై తెదేపా నాయకులు బురధజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు,అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలెంటీర్లు పాల్గొన్నారు.

మైదుగోళంలో తెలుగు మహిళలు మహాశక్తి ప్రచారం

కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

లేపాక్షి, జులై 31 ప్రభాతవార్త : మండల పరిధిలోని మైదుగోళం గ్రామంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి పరిమళ ఆధ్వర్యంలో తెలుగు మహిళలు భవిష్యత్తు గ్యారెంటీపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం నూతనంగా మేనిఫెస్టోలోని పథకాలను మహిళలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందని సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇవ్వడం ద్వారా కుటుంబానికి భారం తగ్గుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల కుటుంబ జీవనం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామాంజినమ్మ, రాష్ట్ర అంగన్‌వాడి కార్యదర్శి వెంకటలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి, లేపాక్షి మండల అధ్యక్షులు జయప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ మారుతిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నాగలింగారెడ్డి, ఆవులరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ చంద్ర, మాలక్క, గాడ్రాలపల్లి లక్ష్మీదేవి, రామచంద్రారెడ్డి, మూర్తి, ఖలీల్, ముబారక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలి

మాట్లాడుతున్న ఎంఈఓల దృశ్యం

ధర్మవరం, జూలై 31,ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయాలని ఎంఈఓల గోపాల్ నాయక్,రాజేశ్వరి దేవిలు తెలిపారు.ఈ సందర్భంగా పోమవారం వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు ప్రతి తరగతికి ఫీజు వసూలు వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలని తెలిపారు.అర్హత కలిగిని ఉపాధ్యాయులను మాత్రమే నియమించి,చక్కటి బోధన ఉండేలా చూడాలన్నారు.విద్యార్థులకు తగిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘించినచో ఆ ప్రైవేట్ పాఠశాల గుర్తింపు విధిగా రద్దు చేయబడుతుందని హెచ్చరించారు.

ప్రభుత్వాలు మారినా మారని పూలికుంట ప్రజల సమస్యలు

వర్షంతో చిత్తడైన పులికుంట రోడ్డు

అమరాపురం,జులై 31,ప్రభాతవార్త: మండలంలో పూలికుంట గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం లేక ప్రభుత్వాలు మారినా కూడా మాగ్రామానికి రోడ్డుసమస్య తీర్చేనాతుడు కరువయ్యారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం రోడ్డు పరిస్థితి ఆధ్వనంగా తయారై గత వారం రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా చిత్తడియి కనీసం పాదాచారులు కూడా నడవలేని దుస్థితిలో పూలికుంట రోడ్డు ఆధ్వనంగా తయారైందని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.అనేక సార్లు ప్రజా ప్రతినిదులు హామిఇచ్చారే గాని ఆచరణలో మాత్రం వారిచ్చిన హామి శూన్యం అన్నారు.ద్విచక్ర వాహనాలలో వెళ్లలన్న కూడా కష్ట తరంగా మారింది.ఎన్నికల సమయం దగ్గపడుతున్న దృష్ట్య ఇప్పుడైన ప్రజా ప్రతినిదులు రోడ్డు సమస్య పరిష్కరించి ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారు.

పిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోండి-యస్‌పి కే శ్రీనివాసరావు

రికార్డులు పరిశీలిస్తున్న యస్‌సి శ్రీనివాసరావు

శెట్టూరు జూలై 31 ప్రభాతవార్త, : పిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోండి జిల్లా యస్‌పి కే శ్రీనివాసరావు అన్నారు.శెట్టూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా యస్‌పి డియస్‌పి శ్రీనివాసులతో ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను రిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు ప్రజలకు ఇక్కడ న్యాయందొరుతుందన్న నమ్మకంతో ప్రజలు వస్తారని వచ్చిన ప్రతి ఇర్యాదుదారున్ని మర్యాదగా గౌరవంతో పలకరించి వారి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోన సీసి కెమెరాలు నేరాలనియంత్రణ,మహిళల భద్రతా,డయల్ 100,దిశాయాప్‌ల గురించి ప్రజలకు,మహిళలకు అవగాహన కల్పించి నేరాలు,దొంగతనాలు నియంత్రణలో ముందుండాలని తెలిపారు ప్రజలకు ఏకష్టం వచ్చినా ముందుగా గుర్తోచ్చేది పోలీసులేనని ప్రజలు మనపై వుంచుకొన్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ప్రజలకు న్యాయం అందేలా చూడాలని అన్నారు ప్యాక్షన్,సమస్యాత్మక గ్రామాలలో శాంతి భద్రతలు నెలకొల్పాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాసులు,యస్ఐ యువరాజు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ

కంబదూరు,జూలై 31,ప్రభాతవార్త: కంబదూరు పోలీస్ స్టేషన్‌ను అడిషనల్ ఎస్పీ హనుమంతు సోమవారం ఆకస్మిక తనఖీ చేశారు.అడిషనల్ ఎస్పీ రాకతో స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.తొలుత ఆయన పోలీస్ స్టేషన్ అవరణాన్ని పరశీలించారు.ఈ సందర్భంగా ఆయన రిసెప్షన్‌ను సందర్శించి పలు కేసులకు సంబంధించిన రికార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మొహరాం పండుగ వేడుకల్లో శనివారం జరిగిన ఆల్లర్లకు సంబంధించిన ఘటన స్థలాన్ని పరిశీలించి ఆయన అక్కడ ప్రజలతో మాట్లాడి పూర్తి వివరిలు రాబట్టినట్లు తెలుస్తుంది.

ఎంఈఓ సేవలు మరువలేనివి

సన్మాణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం,జులై 31,ప్రభాతవార్త: మండలంలో ఎంఈఓగా విధులు నిర్వహించి పామిడి మండలానికి బధిలీపై వెళ్లిన సత్యనారాణకు మండల ఉపాధ్యాయ సంఘం మరియు ఎమ్మార్పి సిబ్బంది సోమవారం ఘనంగ సన్మాణం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందంచే ఎంఈఓ దంపతులకు శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మాణం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అమరాపురం మండలంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో విధ్యాభివృద్ధి కృషి చేయడంతో పాలు,ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరించి సేవలు అందించారని కోనియాడారు.

కళ్యాణ మండపానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న కాలవ

గుమ్మగట్ట,జూలై 31,ప్రభాతవార్త: మండల పరిధిలోని గలగల గ్రామానికి మాజి మంత్రి కాలవ శ్రీనివాసులు మోహరం వేబుకల్లో పాల్గొని చక్కెర తూకం వేసి మొక్కును తీర్చుకున్నారు.తదనంతరం వన్నూరుస్వామి కళ్యాణ మండపం అభివృద్ధి కోసం 60 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజి మంత్రి కాలవ శ్రీనివాసులు,క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న,గిరి,మల్లప్ప,గోనబావి మిద్దింటి ధానవేంద్ర,దాసరి రాజు,లోకేష్, చిన్నుడు కెపిదొడ్డి నాగరాజు,సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొహరం వేడుకల్లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

మొహరం వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

రాయదుర్గం, జూలై 31,ప్రభాతవార్త: మండల పరిధిలోని మొహరం వేడుకల్లో పాల్గొన్న ఏఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీర్లదేవుల్లకు చక్కర చదివింపులు చేపట్టారు. ప్రజలందరూ బాగుండాలని పీర్ల దేవుల్లను కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విధాగం కార్యదర్శి ఉపేంద్రారెడ్డి,సర్పంచ్ నసీమా బేగం,ఎంపిటిసి మదీనా,రహిమాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,దిల్వార్ భాషా,వైస్ సర్పంచ్ గంగన్న, ఆనంద్‌రెడ్డి, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు,డీలర్ రామన్న,రాము,రామాంజనేయులు,ప్రకాష్,శంకర్,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాలు లబ్దిదారులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి

- ఎంపిడిఓ సౌజన్య కుమారి

మాట్లాడుతున్న ఎంపిడిఓ

ధర్మవరం,జులై 31,ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం లబ్దిదారులకు ఎంతగానో ఉపయోగపడిందని ఎంపిడిఓ సౌజన్య కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా దాదాపుగా 98 శాతం మంది అర్హత గల వారు అబ్దిపోందడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హత గల వారు నూరు శాతం లబ్దిపొందాలనే సంకల్పంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని 11 రకాల ధ్రవపత్రాలను ఉచితంగా పంపిణి చేయడం జరిగిందన్నారు.ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా,పరోక్షంగా విజయవంతంకు సహకరించిన వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

చికిత్స కోసం వచ్చిన గర్భిణీలకు భోజన వసతి

గర్భిణీలకు భోజనాలు వడ్డిస్తున్న కమిటీ సభ్యులు

రొద్దం, జూలై 31, ప్రభాతవార్త: వైద్యశాలకు చికిత్స కోసం తచ్చే గర్భిణిలకు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నెలలు నిండిన గర్భిణీలకు ప్రతి నెల ఎస్ఆర్ఆర్ చారిటబుల్ చైర్మన్ తెదాపా రాష్ట్ర కార్యనిక్వహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గర్భిణిలు చికిత్పతో పాటు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అంతే కాకుండా ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు తీసుకోని తల్లి బిడ్డ సురక్షంగా ఉండాలని ఉద్ధేశంతోనే ప్రతి నెల రొద్దం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు.గర్భిణిలు భోజనాలు చాలా చక్కగా ఉన్నాయని ప్రతినెల మాకు మంచి భోజనం ఏర్పాటు చేసిన సవితమ్మకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్,వైద్య సిబ్బంది,నాయకులు తిరుపాల్ నాయుడు,మోపర్లపల్లి లింగప్ప,పెట్రోల్ బంక్ క్రిష్టప్ప,ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణసంఘం అభివృద్ధికి సహకరిస్తాం

వేణురెడ్డిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

హిందూపురం టౌన్, జూలై 31 ప్రభాతవార్త : బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి అన్నారు. సోమవారం బ్రాహ్మణ సంఘం నాయకులు వేణురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య సత్యసాయి జిల్లా అధ్యక్షులు దేశాయిమురళి, ఉపాధ్యక్షులు రామ్మూర్తి, పివి ప్రసాద్‌రావు, నాగేశ్వరరావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

హిందూపురం టౌన్, జూలై 31 ప్రభాతవార్త : పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి వారు వినతిపత్రాన్ని సమర్పించి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి మాట్లాడుతూ పిఆర్‌సి అమలు చేయకుంటే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సిబ్బంది ఎవరైనా మృతి చెందితే వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఎరియర్స్ బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్ డిఎలను తక్షణం చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఇఇ కృష్ణవేణి, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి నుండి తల్లిపాల వారోత్సవాలు

హిందూపురం టౌన్, జూలై 31 ప్రభాతవార్త : మంగళవారం నుండి 7వతేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పట్టణ ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు బిపిఎన్ఐ జాతీయ కార్యవర్గసభ్యులు డాక్టర్ కేశవులు తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా తల్లిపాల ప్రాముఖ్యతను తెలియచేస్తూ వారోత్సవాలు నిర్వహిస్తామని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగే కార్యక్రమాల్లో తాను పాల్గొని అవగాహన కల్పించడం జరుగుతుందని అదేవిధంగా ఈ నెల 7వతేదీన హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పెద్దఎత్తున తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడుతున్న యువకున్ని కాపాడిన పోలీసులు

యువకుని కుటుంసభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, జూలై 31 ప్రభాతవార్త : కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన రాణా అనే యువకున్ని రూరల్ పోలీసులు చాకచక్యంగా కాపాడారు. సోమవారం సాయంత్రం యువకుని తల్లి రూరల్ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే స్పందించిన రూరల్ ఎస్ఐ సురేష్ యువకునికి కాల్ చేయడానికి ప్రయత్నించిగా ఎంత సేపటికి తీయలేదు. అయితే నెట్‌వర్క్ ఆధారంగా పట్టణ శివారులోని కొనకొండ్ల రైల్వే బ్రిడ్జి వద్ద యువకున్ని గుర్తించి ఆత్మహత్య ఘటన నుండి అతన్ని రక్షించారు. అనంతరం కుటుంబసభ్యులను పోలీసుస్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. యువకున్ని కాపాడడంపై రూరల్ ఎస్ఐ సురేష్‌తో పాటు సిబ్బందిని పలువురు అభినందించారు.

మండల సమస్యలను పరిష్కరించండి

- స్పందనలో సబ్‌కలెక్టర్‌కు వినతి

వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

రొద్దం,జులై 31,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రొద్దం మండలంలో నెలకొన్న ప్రజా సయస్యలను పరిష్కరించాలని రొద్దం మండల బిజేపిశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. రొద్దం గ్రామంలో ఆర్‌డిటి సంస్థ ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీకి అనుసంధానం చేసిన శుద్ధ జల కేంద్రంను వెంటనే పునరుద్దరించాలని,రొద్దం గ్రామంలో మురుగుకాలువలు మరమ్మత్తులు చేయాలని,రోద్ద చిన్న చెరువు మరువను మరమ్మత్తులు చేవట్టాలని,రోద్ద మండలంలోని గ్రామాలలో నెలకోన్న త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్,బిజేపి సీనియర్ నాయకులు గంగాధరప్ప, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కెఈ పవన్, నరేష్,వేణు, వెంకటేష్, సురేష్,గోపాల్, మనోహర్,కళ్లకుంట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల పరిష్కారానికై విద్యుత్ ఉద్యోగుల ధర్నా

విద్యుత్ ఉద్యోగులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 31 ప్రభాతవార్త : దీర్ఘకాలంగా వున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గాంధీచౌక్ వద్ద జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇపిఎఫ్ నుండి జిపిఎఫ్‌కు అమలు చేయాలని, పే డివిజన్ వెంటనే చేపట్టాలని, గ్రేట్-2 జెఎల్ఎంలను రెగ్యులర్ చేయాలని, అన్‌లిమిటెడ్ మెడికల్ పాలసీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేంద్రప్రసాద్, డిఇ రాజశేఖర్, మేఘరాజు,లక్ష్మీకాంతరెడ్డి, ప్రహ్లాద, శ్రీనివాసులు,కృష్ణ,తాడిపత్రి,గుత్తి,గుంతకల్లుకుచెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్

డివిజన్ స్థాయి స్పందనలో పాల్గొన్న సబ్ కలెక్టర్ కార్తిక్

రొద్దం,జూలై 31, ప్రభాతవార్త: మండలంలొ డివిజన్ స్థాయి స్పందన కార్యరకమం వెలుగు మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన వివిధ పిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగింది.కొన్నింటిని అక్కడికి అక్కడే పరిష్కరించి,కొన్నింటిని తహశీల్దార్‌కు రెఫర్ చేయడం జరిగింది.ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రొద్దం మండల కేంద్రంలో మొదటి సారి డివిజన్ స్థాయి స్పందనకు విచ్చేసిన సబ్ కలెక్టర్‌కు ఎంపీపీ చంద్రశేఖర్,సింగల్ విండో చైర్మన్ లక్ష్మినారాయణరెడ్డిలు మర్యాదపూర్వకంగా సబ్ కలెక్టర్‌కు పూల బొకే శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆస్తులు కాజేయడానికి నా భర్తను హతమార్చారు

ఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న సాధికున్నీసా

పుట్టపర్తిటౌన్, జులై 31, ప్రభాతవార్త : తన భర్త జావిద్ ఆస్తులు కాజేయడానికే తన మామ నజీర్ అతని బంధువులు కలసి హతమార్చి సాధారణ మరణంగా చెబుతున్నారని హిందూపురం కోటా ఏరియాకు చెందిన సాధిక్కున్నీసా అనే మహిళ సోమవారం ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డికి ఫిర్యాదు చేసింది. 2017లో జావిద్‌తో తన వివాహం కాగా, 2019లో అత్తారింటి వేధింపులపై హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సదరు మహిళ ఫిర్యాదు చేసింది. కాగా అప్పటి నుండి తనను మరింత వేధిస్తూ తన భర్తకు చెందిన ఆస్తులను మామ నజీర్ వ్రాయించుకోవడం జరిగిందని, అయితే జులై17న తన భర్త అనుమానాస్పదంగా మృతిచెందాడని, అతను చనిపోయే 25 రోజుల క్రితం తన భర్తకు చెందిన రూ.35 లక్షల ఆస్తిని తన మామతో పాటు ప్యారు, గోవిందప్పఅనే వ్యక్తులు అమ్మేశారన్నారు. కనీసం తన భర్త మృతి చెందిన విషయం కూడా చెప్పకుండా దాచారని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కావున విచారణజరిపి న్యాయం చేయాల్సిందిగా ఎస్‌పిని కోరింది.

డెంగ్యూజ్వరంతో చిన్నారి మృతి

పుట్టపర్తిటౌన్,జులై 31, ప్రభాతవార్త : పట్టణంలోని కమ్మర వీధికి చెందిన బాలచందర్ నవ్యశ్రీల కుమార్తె చైత్ర (10 నెలలు) అనే చిన్నారి డెంగ్యూ జ్వరంతో మృతి చెందింది. సోమవారం బంధువులు తెలిపిన వివరాల మేరకు చిన్నారి చైత్రకు 9 రోజుల క్రితం జ్వరం రావడంతో స్థానిక సత్యసాయి జనరల్ ఆసుపత్రిలో చూపించారు. అక్కడ వైద్యులు మెరుగైన చికిత్సల కోసం అనంతపురం ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు. శిశువును అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్ళగా జ్వరం ఎక్కువ కావడంతో తలకు ఎక్కిందని, కర్నూలు పెద్దఆసుపత్రికికానీ, లేదాబెంగుళూరుకుకానీ తీసుకెళ్ళాలని వైద్యులు తెలిపారు. అక్కడి నుండి బెంగుళూరుకు తీసుకెళ్ళి సుమారు మూడున్నర లక్షలు ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయిందని, ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో శిశువు మరణించినట్లు వైద్యులు తెలిపారు. శిశువు మరణవార్తతెలిసి తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై సీమకు తీవ్ర ద్రోహం

నిరసన తెలుపుతున్న సిపిఎం,సివిటియు నాయకులు

పుట్టపర్తిటౌన్,జులై 31, ప్రభాతవార్త : కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తామని హామీ ఇచ్చి బిజెపి సీమకు మోసంచేస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు, సి పి ఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్‌లు విమర్శించారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తూ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సీమకు ద్రోహం చేసిన బిజెపి కేంద్ర ప్రభుత్వం నశించాలి, టిడిపి,వైసిపి,జనసేనలు దీనిపై వారి వైఖరిని ప్రకటించాలని, నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, తాము అధికారంలోకివస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తామని బిజెపి నాయకులు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కారని, సీమ ప్ర

03ATP31_03ATP31.qxd 31-07-2023 PM 11:23 Page 1

జీతాలు లేవు...జాబ్ చార్ట్ లేదు...!

ఏ పనిచేయాలో తెలియక సతమతమవుతున్న వైనం - ఇది ఎంఈవో-2ల పరిస్థితి - తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ

అనంతపురం న్యూటౌన్, జూలై 31 ప్రభాతవార్త

ప్రతి మండలానికి ఎంఈవో-2 పోస్టులను కొత్తగా మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. కానీ ఆ కొత్త పోస్టుల్లో పనిచేస్తున్న ఎంఈవో-2లకు నేటికీ జీతాలు చెల్లించలేదు. కనీసం జాబ్‌చార్ట్ కూడా లేకపోవడం గమనార్హం. దీంతో ఏ పని చేయాలో స్పష్టత లేకపోవడంతో గందరగోళానికి గురవుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63 మండ లాలున్నాయి. ప్రతి మండలానికి ఇది వరకు పనిచేస్తున్న ఎంఈవోలను ఎంఈవో-1గా నిర్ణయిస్తూ, ఎంఈవో-2 పోస్టును కొత్తగా క్రియేట్ చేస్తూ ప్రభుత్వం ఇటీవల జీవోను విడుదల చేసింది. ఆ జీవో ప్రకారంగా ఇటీవల హెడ్ మాస్టార్ల నుండి ఎంఈవో-2గా వెళ్ళడానికి ప్రభుత్వం ఆప్షన్లు తీసుకొని ఆ విధంగా నూతన ఎంఈవో-2 పోస్టులను భర్తీ చేస్తూ జూన్ 18న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎంఈవో-2లు ఆయా డివైఈ వోలకు జాయినింగ్ రిపోర్టును అందజేశారు. ఎంఈవో-1గా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తుంది. వారితో పాటు సమానంగా పనిచేస్తున్న ఎంఈవో-2లకు దాదాపు ఒకటున్నర నెల గడుస్తున్నప్పటికీ నేటికీ జీతాలు చెల్లించకపోవడం గమనార్హం. దీంతో వారి కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితికి రావడం గమనార్హం. దీనికి తోడుగా ఎంఈవో-2లకు ఇప్పటి వరకు ఎలాంటి జాబ్ చార్ట్ ఇవ్వకపోవడంతో ఏ పని చేయాలో స్పష్టతలేక గందగోళానికి గురవుతున్నారు. ప్రతి రోజు ఉదయం ఆఫీసుకు వెళ్ళి సాయంత్రం ఇంటి వెళ్తున్నారు. కనీసం వారికి ఎలాంటి అదనపు సౌకర్యాలు కూడా కల్పించకపోవడం గమనార్హం. ఈ సమస్య ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ సమస్య విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ అదిగో ఇదిగో అంటూ కాలయపన చేస్తున్నారే తప్పా నేటికీ జీతాలు చెల్లించలేదు, కనీసం జాబ్ చార్ట్ కూడా ఇవ్వకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం. కనీసం ఇప్పటికైనా విద్యా శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఎంఈవో-2లకు వెంటనే జీతాలు చెల్లించి, జాబ్‌చార్ట్ కూడా ఇవ్వాలని పలువురు ఎంఈవో-2లు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూద్దాం.

విద్యా శాఖ కార్యాలయం

.త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం ః డీఈవో యం.సాయిరామ్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంఈవో-2లకు ఇప్పటి వరకు జాబ్‌చార్ట్ లేదన్న మాట వాస్తవమే. ఒక నెల జీతం కూడా రాలేదన్న మాట వాస్తవమే. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయి.

నేటి నుచి తల్లిపాల వారోత్సవాలు : ఐడిడిఎస్ పీడీ శ్రీదేవి

అనంతపురం, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి

ఆగస్టు ఒకటో తేదీ నుంచి అనంతపురం జిల్లా పరిధిలోని 11 ఐసిడిఎస్ ప్రాజెక్టులలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి తెలిపారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడుతూ జిల్లాలలో మొత్తం 2302 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రాల లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నార. బిడ్డ పుట్టగానే తొలి ఆహార పానీయం తల్లి పాలేనని తెలిపారు. ఇది ప్రకృతి వరమని అన్నారు. ఈ ఏడాది వరల్డ్ అలియన్స్‌ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్ తల్లిపాలను ప్రారంభించడం, పని చేసే తల్లిదండ్రులలో మార్పు తీసుకురావడం అనే థీమ్‌ను కూడా ప్రకటించిందని అన్నారు. తల్లిపాల ప్రాధాన్యతను చాటి చెప్పడానికి ప్రతి ఏటా ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన మేరకు తల్లిపాల వారోత్సవాలను చేపడుతున్నట్టు తెలిపారు. ఆగస్టు రెండో తేదీ నుంచి టిహెచ్ఆర్ ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిడిపిఒలు అంగన్‌వాడీలు సూపర్‌వైజర్లు, ఎడబ్ల్యుడబ్ల్యుఎస్‌లు ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించి విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వైకాపా నాయకుడు గోపాల్ మృతి

గోపాల్ మృతిదేహానికి నివాళ్ళుర్పించిన అనంత చంద్రారెడ్డి,సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

అనంతపురం రూరల్, జూలై 31 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ వైకాపా నాయకుడు,వార్డు సభ్య రాలు సుభద్రమ్మ భర్త అయిన గోపాల్ ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో స్థానిక నాయకుల ద్వారా గోపాల్ మృతి చెందిన విషయంను తెలుసుకున్న అనంత అర్బన్ వైకాపా సీనియర్ నాయకులు అనంత చంద్రాండ్డి,సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, వైఎస్ ఎంపిపి బాలాజీ,వార్డు సభ్యులతో కలసి గోపాల్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధైర్య పడకండి మీకు వైఎస్సాఆర్‌సిపి, అనంత కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సరస్వతి, బాబు, పరదాము,హజమ్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాల్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అంగన్‌వాడి కేంద్రాలకు స్థలాలు కేటాయించండి

స్పందనలో తహశీల్దార్ శ్రీధరమూర్తిని కోరిన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయశ్రీ

అనంతపురం రూరల్,జూలై31ప్రభాతవార్త:

అనంతపురంరూరల్ మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధీలో మొత్తం 131 అంగన్‌వాడి కేంద్రాలు నడపడం జరుగుతుందని ఇందులో 73 అంగన్‌వాడి కేంద్రాలకు సోంత భవనాలు కలిగి ఉన్నాయని మిగత 58 అంగన్‌వాడి కేంద్రాలకు సోంత భవనాలు లేక అద్దె భవనాలలో అంగన్‌వాడి కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందని కావున అద్దె భవనాలలో అంగన్‌వాడి కేంద్రాలను నిర్వహిస్తున్న 58 కేంద్రాలకు ఒక్కో కేంద్రానికి 4 నుంచి సెంటు 5 స్థలంను మంజూరు చేయాలని స్పందనలో తహశీల్దార్ శ్రీధరమూర్తిని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయశ్రీ కోరారు.

రేపు సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్,జూలై31ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలసర్వసభ్య సమావేశంను ఆగస్టు 2న బుధవారం ఎంపిపి గుజ్జల వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ వై.పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో ఇప్పటివరకూ చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్తులో చేపట్టవలసిన పనులపై చర్చించడం జరుగుతుందని కావున సర్పంచులు, ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోవాలి

- టిడ్కో లబ్ధిదారుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న సిఎల్‌డిపి మురళీపై చర్యలకు కౌనిలర్లు డిమాండ్

మాట్లాడుతున్న ఛైర్ పర్సన్

సమావేశానికి హజరైన కౌన్సిలర్లు

కదిరి టౌన్, జూలై 31, ప్రభాతవార్త : మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసిన అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు ఫయాజ్‌బాష డిమాండ్ చేశారు. సోమవారం కదిరి మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పరికి నజిమున్నిసా సాదిక్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశం ప్రారంభంలోనే అజెండా లోని 26, 27 అంశాలను వాయిదా వేయాలని వైస్ ఛైర్మెన్ రాజశేఖర్‌రెడ్డి కౌన్సిలర్లు కళ్యాణ్, ఇస్మాయిల్‌లు ఛైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మున్సిపాలిటీలో వంద మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహి స్తున్నారని అందులో కొంత మంది విధులకు గైర్హాజరువుతూ రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఇందుకు మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు స్పందించి విచారించి తగు చర్యలు తీసుకుంటామని కౌన్సిల్ సభ్యులకు సమాధానం ఇచ్చారు. టిడ్కో గృహాలు కేటా యింపులు సిఎల్‌డిపి మురళీ లబ్ధిదారుల పట్ల అనుచితంగా ప్రవర్తించడంతో పాటు మరికొంత మంది లబ్ధిదారుల వద్ద ము డుపులు తీసుకుని టిడ్కో గృహాలను నిబంధనలకు విరుద్ధంగా కేటాయిస్తు న్నారని తక్షణం విధుల నుండి తొలగించా లని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఎకగ్రీవ తీర్మానం చేశారు. ఈ విషయంపై కమీషనర్ మాట్లాడుతూ ఇటీవలనే తాను టిడ్కో గృహాలను నిబంధనలకు విరుద్ధంగా కేటాయిస్తు న్నారని అందుకు లేఖ కూడా రాసినట్లు కమీ షనర్ తెలిపారు. అనంతరం అజెండా పొందుపరచిన అంశాలను సభ్యులు ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ సిబ్బంది కౌన్సిర్లు పాల్గొన్నారు.

పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందచేసిన మల్లెల జయరాం

అమడగూరు, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని చిన్నగానపల్లి పంచాయతీ మారుతిపురం గ్రామానికి చెందిన సంజీవ పెద్ద కుమారుడు సత్యనారాయణ గత పది రోజుల క్రితం పక్షవాతానికి గురయ్యాడు. దీంతో విషయ ం తెలుసుకున్న అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షులు మల్లెల జయరాం సత్యనారాయణకు వైద్యం నిమిత్తం గోవాకు వెళ్లి వచ్చుటకు వాహనం ఏర్పాటుతో పాటు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు.

వైసిపి పాలనలో రాజకీయ కక్షలకు తావులేదు

- జిల్లా అధ్యక్షులు ఫైలా నరసింహయ్య

అనంతపురం సిటీ, జూలై 31, ప్రభాతవార్త : వైసిపి పాలనలో ఎవరిపైనా రాజకీయ కక్షలకు తావులేదని వైసిపి జిల్లా అధ్యక్షుడు ఫైలా నరసింహయ్య స్పష్టం చేశారు. జిల్లా వైకాపా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే తనపై పదుల సంఖ్యలో కేసులు నమోదు చేశారని జేసి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. జిల్లాలో ఎందరో టిడిపి నేతలు ఉన్నారని రాజకీయ కక్షలు ఉంటే వారందరిపై వైసిపి ప్రభుత్వంలో కేసులు నమోదు కాలేదన్నారు. కేవలం గతంలో అధికారంలో ఉన్నప్పుడు జేసి కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలు, సామాన్యులపై వేదింపులు శాపాలుగా మారాయి తప్ప రాజకీయ వైరం ఇందులోలేదన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి వల్లే శాంతిభద్రల సమస్యలు లేకుండా ఉంటోందన్నారు. రాజకీ యంగా జేసి కుటుంబాన్ని తాడిపత్రి ప్రజలు అండంగా నిలవరని ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు ఫైలా నరసింహయ్య

క్షేత్రస్థాయిలో హెచ్ఎం నాయకత్వం పటిష్టంగా ఉండాలి

జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, జూలై 31 ప్రభాతవార్త

నగర శివారు టిటిడిసిలో నాయకత్వ లక్షణాలపై హెచ్ఎంలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మూడవ బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభం అయింది. ఈ శిక్షణను డీఈవో యం. సాయిరామ్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా డీఈవో మాట్లాడుతూ ...పాఠశాల విద్య బలోపేతం కావాలంటే క్షేత్రస్థాయిలో అమలులో ప్రధాన భూమిక పోషించే స్కూల్ హెడ్స్ నాయకత్వం పటిష్టంగా ఉండాలని, అందుకోసం ప్రతి స్కూల్ హెడ్‌కి నాయకత్వం శిక్షణను ఇచ్చి వారిలో నాయకత్వ స్ఫూర్తి ఇచ్చే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రీజినల్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరుగు తున్నాయన్నారు. అలా మన అనంతపురం రీజియన్‌లో నాలుగు జిల్లాలు అయిన కర్నూల్, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఉన్నత పాఠశాలల హెడ్ మాస్టర్లను ఆరు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం మూడవ బ్యాచ్‌కు జరుగుతుందన్నారు. అలాగే డీఈవో నాయకత్వ ప్రాధాన్యతను క్షణంగా హెచ్ఎంలకు వివరించారు. కైవల్య ఫౌండేషన్ నుండి ప్రతినిధి నాగమ్మ క్వాలిటీ ఆఫ్ లీడర్‌షిఫ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో పివి ప్రసాద్, ఏఏఎంవోలు రఫీ,చంద్రమోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, నాలుగు జిల్లాల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో యం.సాయిరామ్

ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాం సిపిఐ

ఇంటి స్థలాల కోసం ఎగబడిన ప్రజలు

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

కూడేరు,జూలై 31,ప్రభాతవార్త: ఇల్లు లేని నురుపేదలకు ఇంటి స్థలాలు ప్రభుత్వం నుండి వచ్చేంత వరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు కమ్మూరు వద్ద ఉన్న అగ్రిగోల్డ్‌లో లబ్ధిదారులతో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున,సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్ మాట్లాడుతూ ఇల్లు లేని వారందరికీ ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లు లేని నిరుపే దలు అందరూ కూడేరు మండలంలోని సర్వే నెంబర్ 11లో గుడిసెలు వేయాలని ప్రయత్నం చేస్తూ ఉంటే రెవెన్యూ అధికారులు తొలగిం చడం బాధాకరమన్నారు.కూడేరు మండలంలో అనేక ప్రభుత్వ భూములు ఆక్రమణ లకు గురవుతుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శి నారా యణ మ్మ,రైతు సంఘం నాయకులు రమణ,సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాము లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్ల రాయుడు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నారాయణప్ప,రైతు సంఘం మండల నాయకులు ప్రసాద్,వెంకటేష్,ధనరాజ్,ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహ ఏర్పాటుకు అడ్డు తగలడం హేమమైన చర్య

- ఏపీ రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి

ఎస్కేయూ,జూలై 31,ప్రభావార్త: ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగలకుంట నరేష్ కుమార్ రెడ్డి, గౌరవాధ్యక్షులు గట్టిరెడ్డి భయపండ్డి, విద్యార్థి విభాగం కో ఆర్డినేటర్ ఆర్ వితిన్ రెడ్డి సోమవారం శ్రీకృష్ణదేవరాయ యూని వర్శిటీలో విలేకరుల జమావేశం ఎర్పాటు చేశారు.ఈ సందర్భంగా వ్యవస్థా పక అధ్యక్షులు గంగులకుంట నరేషఖ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యా ఫీజు రియంబర్స్మెంట్ పెట్టి ఎంతో మందికి ఉన్నత విద్యను ప్రసాదిం చిన గొప్ప నేత దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి.ఈయనకి కులం, రాజకీయ పార్టీ ముద్ర వేయడం బాధాకరం. వైయస్సార్ విగ్రహం ఏర్పాటు అడ్డుకోవాలనిపిస్తే ఎంతవరకు అయినా వెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సిద్ధంగా ఉంది.వైయస్సార్ విగ్రహం ఏర్పాటును ఎస్కేయూలో అడ్డుకోవడం హేమమైన చర్య.దీనిని ఎవరు హర్షించరు అని తెలిపారు.గౌరవాధ్యక్షులు భయపరెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతితంగా పేద వర్గానికి ఉన్నత విద్యను అందించడంలో దేశంలోనే మొట్టమొదటి అద్దీయుడు వైయస్సార్. అంతటి గోప్ప చరిత్ర కలిగిన వ్యక్తి విగ్రహానికి అడ్డు తగలడం,ఇలాంటి వారిని ప్రజలు క్షమిం చరు.విద్యార్థి విభాగం కో అర్డినేటర్ నితిన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఎంతె మందికి విద్యాబుద్ధులు నేర్పారు వారందరి మద్దతుతో ఎస్కేయూలో వైయస్సార్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు.దీనికి మా అందరి సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పలహాదారు పాటిల్ రామకృ ష్ణారెడ్డి, పురు షోత్తంండ్డి, ఆకుతోటపల్లి ఎంపిటిసి సునీల్ దత్తారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నా రు.

మాట్లాడుతున్న నాయకులు

సరస్వతీ నమస్తుభ్యం..నిర్లిప్తతే సమస్తం..!

తాడిపత్రి, జులై31,ప్రభాతవార్తః దాదాపు ఆరు దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన యాడికి మండలం రాయలచెరువు ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహ ప్రతిష్ట ఏళ్ల తరబడి నిర్లిప్తతకు గురవుతోంది. ఈ పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు జరిగినప్పుడల్లా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు పలు రకాల సేవలందిస్తున్నారు. అయితే సరస్వతీ విగ్రహ ప్రతిష్ట మాత్రం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తూనే ఉంది. లక్షుంపల్లికి చెందిన ఓ పూర్వ విద్యార్థి వేలాది రూపాయలు వెచ్చించి సరస్వతీ మండప నిర్మాణం పూర్తి చేయగా, రాయలచెరువుకు చెందిన మరి కొందరు పూర్వ విద్యార్థులు విరాళాలు సేకరించి సరస్వతీ విగ్రహాన్ని తెచ్చి పాఠశాలలో ఉంచారు. వీరి మధ్య సమన్వయం కొరవడటంతో సరస్వతీ విగ్రహం పాంశాల గదిలో ఓ మూలకు చేరి ఏళ్లుగా ఎదురు చూస్తోంది. ఇప్పటికైనా పూర్వ విద్యార్థులు స్పందించి సమన్వయంతో విగ్రహ ప్రతిష్ట పూర్తి చేస్తే ఈ పాఠశాల పరిపూర్ణతను సంతరించు కుంటుందని ప్రస్తుత విద్యార్థులు, ఉపా ధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

మూలకు చేరిన సరస్వతీ విగ్రహం



విగ్రహ ఏర్పాటుకు నోచుకోని మండపం

మణిపూర్ ఘటనపై క్రైస్తవుల శాంతిర్యాలీ

తాడిపత్రిఅర్బన్, జూలై 31 ప్రభాతవార్త

మణిపూర్‌లో మహిళలు, క్రైస్తవులపై జరుగుతున్న ఘటనలు, చర్చిలను కూల్చివేయడాన్ని నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ తాడిపత్రి పట్టణంలో దైవసేవకులు, సంఘ పెద్దలు, క్రైస్తవ విశ్వాసు లు, క్రైస్తవులు సోమవారం శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పోలీసుస్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవు లపై జరుగుతున్న దాడు లు అరికట్టాలని, వారికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో దాదా పు 500 మంది క్రైస్తవులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న దృశ్యం

స్పందనలో వినతిపత్రం అందచేసిన టిడిపి కౌన్సిలర్లు

తాడిపత్రిఅర్బన్, జూలై 31 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్య క్రమ ంలో తాడిపత్రికి చెందిన తెలు గుదేశం పార్టీ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికి వినతి పత్రం అందచేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలోని ఎస్‌బిఐ బజార్ బ్రాంచ్ వెనుక మున్సి పాలిటీ చట్టానికి వ్యతిరేకంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని కోరుతూ స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్‌వైస్‌చైర్మన్, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్పందనలో వినతిపత్రం అందచేస్తున్న టిడిపి కౌన్సిలర్లు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

- కేతిరెడ్డి బ్రదర్స్

తాడిపత్రిఅర్బన్, జూలై 31 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. పట్టణంలోని వాటర్‌వర్క్స్ రోడ్డులోని సచివాలయం పరిధిలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వార్డులోని ప్రతి ఇంటికి వెళుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ అర్హులందరికి సంక్షేమ పథకాలను అందచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల తోడ్పాటునందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి సోదరులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జూలై 31 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువనయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి, గోపాల్‌రెడ్డి కాలనీల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అమ్మఒడి, నేతన్ననేస్తం పథకాలు వర్తింపచేయండి

యాడికి, జూలై 31 ప్రభాతవార్త

అరు హులకు అమ్మఒడి, నేతన్నన ేస్తం పథకాలు వర్తింపచేయాలని మండల బిజెపి నాయకులు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అలెగ్జాండర్‌కు వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి ఇంకనూ అమ్మ ఒడి మొత్తం అం దలేదని, నేత కార్మికులకు నేతన్న నేస్తం అర్హులందరికి అందచేయాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అంద చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పొట్టే గంగాధర్, ఉపా ధ్యక్షులు దాసరి జయరాముడు, వద్ది రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతా చౌడయ్య, వేణుగో పాల్, కృపాకర్, ప్రసాద్, రఘునాథ్, శ్రీధర్, గంగన్న, శివ, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పిఎంఏవై-జి గ్రౌండింగ్ ప్రోగ్రెస్‌పై శిక్షణ

యల్లనూరు, జూలై 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంఎండిఓ కార్యాలయంలో సోమవారం హౌసింగ్ డిఇ శ్రీమన్నారాయణ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ పిఎంఏవై-జి గ్రౌండి ంగ్ సంబంధించి నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ల దృవీకరణ కోసం 90 రోజుల్లో చెల్లింపు, ఐహెచ్ హెచ్ఎల్ చెల్లింపు, తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూప రింటెండెంట్ రామచంద్రారెడ్డి, హౌసింగ్ ఏడి సుప్రజ, పంచాయతీ కార్య దర్శులు గీత, కృష్ణవేణి, బాబు, సుజాత, స్నేహ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

04ATP31_04ATP31.qxd 31-07-2023 PM 11:09 Page 1

రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, జులై 31 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 20వ వార్డులో సోమవారం గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతీరెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించి స్వర్గీయ వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచవాలయ వ్యవస్థను రూపొందించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారన్నారు. గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షే మమే లక్ష్యంగా అన్నివర్గాల ప్రజల ఆర్థికాభి వృద్ధికి చేయూతనందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగించాలని ఆకాక్షించారు. అంతకుముందు పెద్దఎత్తున బాణా సంచాను పేలు స్తూ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతీరెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు వారిని సన్మానించారు. ఈకార్య క్రమంలో ఎంపిడిఓ ప్రభా కర్, ట్రాన్స్‌కో ఏఈ మధుసూధన్, ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావ నూరు శోభామ ధుసూదన్‌రెడ్డి, వైసీపీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్లు పెమ్మక చెన్నకేశవరెడ్డి, గౌరప్ప, సోరకాయలపేట, అనుంపల్లి సర్పంచులు నాగేశ్వ ర్‌రెడ్డి, నారాయణ స్వామి, నాయకులు జానకిరామిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, జోజోడే కుమార్, హరినాథ్‌రెడ్డి, పి.కొండా పురం సునీల్ కుమార్‌రెడ్డి, పి.కొత్తపల్లి ఎం.ఎంహెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి, అనుంపల్లి సూరి, రామచంద్ర, ఈశ్వర్‌రెడ్డి,, రామనాథ్‌రెడ్డి, ఆసిఫ్, మున గల రంగనాయకులు, రెక్కల చంద్రశేఖర్‌రెడ్డి, ఉమేష్, చంద్రశేఖర్‌రెడ్డి, ఓబు ళేసు, శివయ్య, చినరాయుడు, నీలకంఠరెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిచవాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

వై.వెంకట్రామిరెడ్డి, నైరుతీరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

పేదల అభ్యున్నతే మన ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం - ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి

తలుపుల, జులై 31 ప్రభాతవార్తః

పేదల అభ్యున్నతే మన ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యంమని ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు.గడప గడపకు కార్యక్రమంలో బాగంగా మండలపరిదిలోని పెద్దన్నవారిపల్లి సచివాలయం పరిదిలోని పెద్దన్నవారి పల్లి, వేమలగొంది,సంగటివారిపల్లి,వడ్డిపల్లి,చిన్నపల్లి,కాయలపల్లి తదితర గ్రామాలలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ప్రతి గ్రామంలోను మంగళ హారతులతో,పూలమాలలతో మహి ళలు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర ్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడప తొక్కుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడి ్డ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అంద చేస్తూ పథకాల గురించి అడిగి తెలుసుకొన్నారు.మన ముఖ్యమంత్రి తన సుదీ ర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 99శాతం హామీలను నేరవే ర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకు నేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలు ంటే అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టా లన్నారు. కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు,ప్రభు త్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చే రవే న్తున్నామన్నారు. ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేం దుకే ముఖ్య మంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపె స్టోలను పెట్టి ఏ ఒక్కటి నెరవే ర్చలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్ర మం చేపట్టిందన్నారు .ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రఘు నాయక్, సర్ప ంచులు శ్రీరామిరెడ్డి,షేక్షావలి,పెద్ది నాయుడు, మల్లి,మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి, ఫయాజ్ అహమ్మద్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ కులశేఖ ర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామక్రిష్ణారెడ్డి ,మదుసూదన్‌రెడ్డి, టీచర్ టోపి రమణ, గోపాల్‌రెడ్డి మౌళా,క్రి ష్ణారెడ్డి, లోకనాథరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు తహశిల్దార్ శ్రీదర్, ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు,ఏ,ఓ షాదాబ్, ఈఏఆర్‌డి శకుంతల వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

మూడు సార్లు ఎమ్మెల్యేవి గార్మెంట్ పరిశ్రమను పట్టించుకోలేదెందుకు

- సెల్ఫీ ఛాలెంజిలో కాపును నిలదీసిన కాలవ

రాయదుర్గం,జూలై 31,ప్రభాతవార్త: మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గంలో గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధి ఎంతమాత్రం శ్రద్ధ చూపడంలేదని మాజీ మంత్రి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు.తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా టీడీపీ హయాంలో 74 ఉడోగోళం సమీపంలో నిర్మించిన ఆపెరల్ పార్కు వద్ద సోమవారం 16వ సెల్ఫీ వీడియోను ఆయన విడుదల చేశారు. ఒకప్పుడు ఎక్కువ మందికి జీవనోపాధి కల్పించిన చేనేత రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనైన నేపథ్యంలో చాలా మంది గార్మెంట్ పరిశ్రమ వైపు మొగ్గు చూపారన్నారు. నియోజకవర్గంలో దాదాపు 10 వేల కుటుంబాలు దుస్తుల తయారీ ద్వారా ఉపాధి పోందుతున్నారు.వీరానా అదుకునేందుకు తాను ఎంపిగా ఉన్న సమయంలో 2003లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాయదుర్గం,పామిడి టెక్స్ టైల్ పార్కులను మంజూరు చేయించానన్నారు. తరువాత రాయదుర్గంలో గార్మెంట్స్ పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పాలనలో చర్యలు శూన్యమన్నారు.కనీసం ఒక్క యూనిట్‌ను కూడా నిర్మిం చలేక పోయారు. 2014లో రాయ దుర్గం ఎమ్మెల్యేగా గెలిచాక జిల్లా కలెక్టర్, జౌళి శాఖ అది కారులతో పాటు బ్యాంకర్లతో పలుదపాలుగా సమావేశం నిర్వహించి, మొత్తం ఆరు యూనిట్ల ఏర్పాటుకు కృషి చేశాను. 2009-14 మధ్య కాలంలో ఎమ్మె ల్యేగా ఉన్న కాపు రామ చంద్రా ెండ్డి ఆపేరల్ పార్కును ఎందుకు అభివృద్ధి చేయలేదని ఆయన ప్రశ్నించారు. కాపు అసమర్థత ,చేతకాని తనం వల్లే 2009-14 మధ్యకాలంలో ఒక్క యూనిట్ కూడా రాలే దన్నారు. ప్రస్తుతం నాలుగేళ్ల కాలంలో ఎన్ని యూనిట్ల ఏర్పాటుకు కృషి చేశాడో కూడా చేప్పాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోని టెక్స్ టైల్ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

16వ సెల్ఫీ వీడియోను విడుదల చేస్తున్న దృశ్యం

కస్టమర్లు అందించిన సహకారంతోనే కరూరువైశ్యా బ్యాంకు అభివృద్ధి

బళ్లారి, జూలై31, ప్రభాతవార్త ; దేశంలోని జాతీయ బ్యాంకుల్లో ఒక్కటైన కరూరువైశ్యా బ్యాంకు వినియోగదారులు అందించిన సహకారంతో అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ ప్రగతిబాటలో అడుగులు వేస్తున్నదని బ్రాంచి మేనేజర్ పోలిశెట్టి లీలారావు తెలిపారు. బ్యాంకు సమగ్రాభివృద్ధిలో కస్టమర్లకు సేవలు అందించేందుకు తమ బ్యాంకు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సోమవారం బళ్లారిలోని కరూరు వైశ్యా బ్యాంకులో 17వ వార్షికోత్సవం వినియోగదారుల సభలో ఆయన ప్రసంగించారు. కరూరు వైశ్యా బ్యాంకు 1916లో ప్రారంభమై అంచలంచెలుగా ఎదిగి వినియోగదారులకు ఉత్తమ బ్యాంకుగా ప్రగతిబాటలో పయనిస్తున్నదని, 107 సంవత్సరాలుగా బ్యాంకు దేశం నలుమూలల విస్తరించి ప్రజలకు సేవలందిస్తున్నదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కరూరు వైశ్యాబ్యాంకు 808 బ్రాంచిలు కలిగి ఉన్నదని, 1640 ఏటీఎంలు కలిగి ఉన్నదని, 601 క్యాష్ రీ-సైలర్స్ కలిగి ఉండి, పెద్ద బ్యాంకులతో పోటీ పడి బిజినెస్ జరుపుతున్నదని వివరించారు. ఈ సందర్భ ంలో బ్యాంకు కస్టమర్‌లకు బ్యాంకు అందించే సౌలభ్యాలు, గృహ, వాహన, పర్సనల్ లోన్ల సౌలభ్యం, ఎఫ్‌డీ సౌలభ్యం గురించి వివరించి చెప్పారు.

ప్రసంగిస్తున్న బ్రాంచి మేనేజర్ పోలిశెట్టి లీలారావు

టిడిపి దుల్హన్‌తో కొన్ని కుటుంబాలకే లబ్ధి చేకూరింది

- మైనార్టీల గురించి మాట్లాడే నైతికత టిడిపి నేతలకు లేదు - వైసిపి నేతల విమర్శలు

అనంతపురం సిటీ, జూలై 31, ప్రభాతవార్త : టిడిపి నేతలు పదేపదే దుల్హన్ పథకం గురించి మాట్లాడుతుంటారని దుల్హన్ పథకం కొన్ని కుటుంబాలకే మేలు చేకూరిందని ఈ పథకం టిడిపి నేతలు ఆర్థికంగా లబ్ధిపొందారు తప్ప మైనార్టీలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందని మైనార్టీ జిల్లా యువజన అధ్యక్షులు సైపుల్లా బేగ్ విమర్శించారు. జిల్లా వైకాపా కార్యలయంలో సోమవారం మైనార్టీ జిల్లా విభాగం అధ్యక్షులు సైపుల్లా బేగ్, నగర మేయర్ వసీం, వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ రిజ్వాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత పురంలో టిడిపి నేతలు నిర్వహించిన మైనార్టీల సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన, వైసిపి ప్రభుత్వంపైన చేసిన విమర్శలను ఖండించారు. 14 ఏళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి మైనార్టీలకు చేయలేని మేలును నాలుగేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. ముస్లింలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కు తుందన్నారు. నాలుగేళ్ల టిడిపి పాలనలో మైనార్టీలకు మంత్రి వర్గంలో అవ కాశం కూడా లేకుండా పరి పాలన కొనసాగించిన టిడిపి నేతలకు మైనార్టీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిడిపి నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మైనార్టీలు విశ్వ సించరని మైనార్టీలంతా వైసిపి వెంటే ఉంటారని స్పష్టం చేశా రు. సమావేశంలో మార్కెట్ యూర్డ్ ఛైర్మెన్ ఫయాజ్, కార్పోరేటర్లు రహం తుల్లా , బాబాఫకృద్దీన్, నాయకులు ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మైనార్టీ నేతలు

'పివికెకెలో'లో ప్రాంగణ నియామకాలు

అనంతపురం, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురంలోని స్థానిక రుద్రంపేట పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో టెక్ మహింద్రా సంస్థ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు బండి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ ప్రాంగణ నియామకాలను డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యా ర్థుల కోసం నిర్వహించామని తెలిపారు. ఈ నెల 28న ప్రారంభమయిన ఈ నియామకాలలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 800 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. రెండు రోజుల పాటు ఈ నియామక ప్రక్రియ కొనసాగిందని అన్నారు. అనంతరం ఎంపికైన 144 మంది విద్యార్థుల వివరాలను సోమవారం మహింద్రా సంస్థ ప్రతినిధులు అందజేశారని తెలిపారు. వీరిలో 73 మంది పివికెకె ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. అనేక దేశ విదేశ ప్రఖ్యాత సంస్థలతో ముందస్తు ఒప్పందాలు కుదుర్చుకున్నామని, ఆయా సంస్థలకు కావాల్సిన నైపుణ్యాలను సైతం ఆయా సంస్థల ప్రతినిధులతోనే శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. దాని వల్ల ప్రాంగణ నియామకాల్లో పివికెకె ఐటి కళాశాల అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. ప్రాంగణ నియామక అధికారి డాక్టరు భాను కిరణ్ మాట్లాడుతూ ఇంటర్వ్యూ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఒప్పంద చర్చలు, సాంకేతిక ఇంటర్వ్యూ, హెచ్ఆర్ ఇంటర్వ్యూ అనంతరం పివికెకె ఇంజినీరింగ్ కళాశాల నుంచి 73 మంది ఎంపికయ్యారని అన్నారు. వీరిని మూడు నెలల పాటు శిక్షణ ఇస్తారని అ న్నారు. వార్షికాదాయం 2.4 లక్షల నుంచి 3 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టరు పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, సంస్థ అసోసియేట్ మేనేజరు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది

జిల్లాలో విజయవంతంగా జగనన్న సురక్ష కార్యక్రమం

- జిల్లాలో 663 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో కార్యక్రమం పూర్తి

- విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం కింద జిల్లాలో 2,51,614 సర్వీస్ రిక్వెస్ట్‌లు రైజ్ చేయగా 2,47,641 సర్వీస్ రిక్వెస్ట్‌లకు పరిష్కారం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో దాదాపు నెల రోజుల పాటు నిర్వహించడం జరిగిందని 1వతేదీ నుండి కార్యక్రమం మొదలైందని 28వ తేదీన చివరి షెడ్యూల్ పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జూన్ 24వతేదీ నుండి సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ఇంటింటికి వెళ్లడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు మెంబర్లు జగనన్న సురక్ష కార్య క్రమం కింద ఏం చేయబోతున్నామనేది ప్రజలకు తెలియచేశారన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా 11 రకాల సర్టిఫికెట్లకు సంబంధించిన సర్వీసులు అందించడం జరిగిందన్నారు. గ్రామ, వార్డు సచివా లయం వ్యవస్థ వచ్చిన తరువాత పారదర్శకంగా లబ్దిదారులు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాల లబ్ది అంది ంచేలా సచివాలయం పరిధి లోనే దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కింద మరో అడుగు ముందుకువేస్తూ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలియచేస్తూ అర్హత కలిగిన లబ్దిదారులు ఎవరైతే వున్నారో వారికి సంక్షేమ పథకాల లబ్ది అందుతన్నాయా లేదా అనేది పరిశీలించి ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎవరైనా లబ్దిదారులు అర్హత వుండి మిస్ అయి వుంటే వారికి లబ్ది చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ఇంటింటికి వెళ్లి లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

దివ్యాంగుల పునారావాస కేంద్రం ఏర్పాటుకు చర్యలు - డిఆర్‌ఓ కొండయ్య

పుట్టపర్తిరూరల్, జులై 31, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా నందు దివ్యాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య తెలియజేశారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నందు జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటుపై జిల్లాస్థాయి సమావేశం నిర్వహించి పలు అంశాలను సమీక్షించారు. ఈ సమావేశం నందు ఉమ్మడి జిల్లాల విభిన్న ప్రతిభావంతులశాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ రసూల్, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మికుమారి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా.సెల్వియ సాల్మన్, డిసిహెచ్‌ఎస్ డా.తిప్పేంద్ర నాయక్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, వికలాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ కొండయ్య మాట్లాడుతూ, వికలాంగుల పునరావాస కేంద్ర ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని, ఇతర అవసరాలకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి తనకు పంపాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ రసూల్‌ను ఆదేశించారు. వికలాంగుల పునరావాసకేంద్రం నందు ఉన్న వారి ప్రయోజనాలు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ఏర్పాటు చేయాలని, ఇందు కొసం ప్రభుత్వానికి నివేదికలు సమర్పించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందు కోసం ఇదివరకే దరఖాస్తులు చేసుకున్న వాటిని కమి టీ ఆధ్వర్యంలో పరిశీలిం చా లని, అనంతరం జిల్లా కలెక్టర్ కు సిఫార్సు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా కేంద్రంలో అవసరమైన వారికి శస్త్రచికి త్సలు, వినికిడి పరికరాలు అమర్చడం వంటివి చేపట్టేందుకు రెఫర ల్‌గా ఆసుపత్రులకు సిఫార్సులు, అలాగే వికలాంగులకు ఉపకర ణాల అందజేతకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. సిబ్బంది నియామకం, డిడిఆర్‌సి నందు మౌళిక సదుపాయలు, తాత్కాలిక ఏర్పాట్లపై కూడా చర్చించారు. అలాగే డిఆర్‌డిఎ ద్వారా పెన్షన్లు, బిడ్డ జన్మించిన తక్కువవ్యవధి లోనే వైకల్యాలు ఏమైనా ఉంటే గుర్తించడానికి ఐసిడిఎస్ శాఖ ద్వారా చర్య లు, వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు, డిఎంహెచ ఓ ద్వా రా అందజేయాల్సి ఉంటుందన్నారు. ఉపాది కల్పన అధికారి శాఖ ద్వారా కూడా వికలాంగుల పునరావాస కేంద్రంలోని దివ్యాంగులకు వివిద శిక్షణ, అవగాహన కార్యక్రమాల సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. పునరావాస కేంద్రం ఎంపిక అనంతరం ఆయా సంస్థల నేతృత్వంలో విభిన్న ప్రతిభావంతులకు అనువైన భవనాన్ని ఇతర వసతుల కల్పనకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలి డిఆర్‌ఓ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

మాట్లాడుతున్న డిఆర్‌ఓ కొండయ్య

మాతృశిశు మరణాలను నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జులై 31, ప్రభాతవార్త

జిల్లాలో మాతృ శిశు మరణాలు సంభవించకుండా నియంత్రించేందుకు సంబంధిత శాఖల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఏప్రిల్,మే,జూన్‌నెలల్లో జరిగిన మాతృ, శిశు మరణాలపై వైద్యఆరోగ్య శాఖఅధికారులతో సంయుక్త కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ యేడాది ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరువరకు జిల్లాలో 3 మాతృమరణాలు, 17 శిశు మరణాలు సంభవించయని, ఇందులో రామగిరి,దర్శనమల, ధర్మవరం మండలాల్లో ఒక్కొక్కటి చొప్పుడు మూడు మాతృమరణాలు, చిలమత్తూరు-2, బత్తలపల్లి-3, కల్లుమర్రి-1, సోమందేపల్లి-3, రామగిరి-2, దర్శనమల-1, గాండ్లపెంట-2, నల్లచెరువు-2, పుట్టపర్తి-1 చొప్పున మొత్తం 17 శిశు మరణాలు సంభవించినట్లు గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. ఆయా పిహెచ్‌సిల పరిధిలో హైరిస్క్ ప్రెగ్నెన్సి ఉన్నవారిని గుర్తించడం లేదని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో ఎఎన్‌ఎం, ఆశావర్కర్లు,మెకడికల్ అధికారులు సమన్వయంచేసుకొని పని చేయాలన్నారు. ప్రాథమికారోగ్య కేంద్రాలకు వచ్చే హై రిస్క్ గర్భవతులు నుపరీక్షించి వారికినా ణ్యమైన వైద్యం అందించాలని, ప్రైవేటు ఆంబులెన్స్ డ్రైవర్లతోపాటు, ప్రైవే టు ఆసుపత్రుల యాజమాన్యాలు తదుపరి జరిగే సమావేశాల నందు ఖచ్చితంగా సమావేశాలకు హాజరయ్యే విధంగా వైద్యసిబ్బంది కృషి చేయాలన్నారు. ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని ఎల్.సి.కె.పురం ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఆరోగ్య కార్యకర్తకు షో కాజ్ నోటీస్ జారీచే యాలని, బత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు సరిగా లేవని డాక్టర్లను హెచ్చరించారు. ప్రతి ఒక్క కేస్ స్టడీ సమగ్ర రిపోర్టులు ఉండాలని డిపిహెచ్ ఎన్.వీరమ్మని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిఎంహెచ్‌ఓ డా. సెల్విసాల్మన్, డిసిహెచ్‌ఎస్ డా.తిపేంద్రనాయక్, డిఐఓ డాక్టర్ కృష్ణ య్య, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ పి.మంజువాణి, పిడియాట్రిస్ట్ డి.వెంక టేశ్వర్లు, గైనకాల జిస్ట్ డా.పద్మలత, డిపిఎంఓ కుల్లాయప్పనాయక్, అంగన్‌వాడీ సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, మెడికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

హాజరైన వైద్యఆరోగ్య శాఖ అధికారులు

చట్టాలపై అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహన అవసరం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 31 ప్రభాతవార్త

సమాజ హితంలో ముందుండే అంగన్‌వాడి కార్యకర్తలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే సేవలపై అవగాహన కలిగి వుండాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి దీనబాబు పేర్కొన్నారు. సోమవారం న్యాయ సేవ సదన్‌లో సమగ్ర శిశు అభివృద్ధి పథకం సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, అధికారులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సంస్థ కార్యదర్శి దీనబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్, శాశ్వత లోక్‌అదాలత్, మధ్యవర్తిత్వం, బాల్య వివాహాల నిరోధం, అక్రమ మానవ రవాణా నిరోధం, తదితర అంశాలపై వక్తలు అవగాహన కల్పించారు. న్యాయమూర్తి దీనబాబు మాట్లాడుతూ చిన్నారులకు అక్షరాభ్యాసం మొదలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యానికి దోహదపడే పలు సేవలు అంగన్‌వాడి కార్యకర్త